కర్నూలు । నంద్యాల వార్త
27 ఫిబ్రవరి , 2024 మంగళవారం పేజీలు 4

# మాట ఇచ్చాడంటే... నెరవేరుస్తాడంతే..!

- వైసీపీ మండల యువ నాయకుడు గురునాథ్‌రెడ్డి
- రూ.45 లక్షలతో బాపురం చిన్నవంక వంతెన బ్రిడ్జి ఏర్పాటు
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన ఐదు గ్రామల ప్రజలు





**కౌతాళంరూరల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మాట ఇచ్చాడంటే... నెరవేరుస్తారంతేనని వైసీపీ మండల యువ నాయకుడు గురునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని బాపురం గ్రామంలో దాదాపుగా రూ.45 లక్షలతో నిర్మిస్తున్న చిన్నవంక వంతెన నిర్మాణం పనుతు పూర్తి అయ్యాయి. గత కొన్ని నెలల నుంచి నదిచాగి నుంచి బాపురం గ్రామం వరకు ఆర్టీసీ బస్సులు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని మండల జేసీఎస్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, గురునాథ్‌రెడ్డి ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూర య్యేలా కృషి చేశారు. కాంట్రాక్టర్తట మాట్లాడి బ్రిడ్జిపై ఉన్న చిన్నచిన్న పనులను పూర్తి చేయించారు. అనంతరం దొమ్మలదిన్నెశివారు నుంచి బాపురం చెక్‌పోస్టు వరకు జేసీబీని ఏర్పాటు చేసి అక్కడక్కడ ఉన్న గుంతలను గ్రావెల్ పూడ్చడం జరిగింది. తిరిగి ఆర్టీసీ బస్సులు పున: ప్రారంభం అవుతుండడంతో ఇంతకాలం ఇబ్బంది పడ్డ ఐదు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగనన్నకు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డిలకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీటీసీ జైపాల్, అగసలదిన్నె శ్రీకాంత్‌గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు.. రైతులు దుర్మరణం..!

: మిర్చి అమ్ముకోవడానికి వెళుతూ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి
: మరో ఇద్దరికి తీవ్ర గాయాలు







**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త** మండల పరిధిలో నాగలాపురం గ్రామానికి చెందిన రైతులు ఆదివారం తమ పొలాల్లో పండించిన బ్యాడిగి మిర్చిని అమ్మేందుకు టెంపోలో తీసుకెళ్లారు. అర్ధరాత్రి దాటిన తర్వాత దావనగేరి సమీపంలో టెంపో బోల్తా పడడంతో టెంపోలో ఉన్న రైతులు మస్తాన్,పెద్ద యంకన్న,ఆటో ఈరన్నలు మిర్చిసంచుల కింద పడి ఊపిరి ఆడక తీవ్ర రక్తగాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు రైతులు తీవ్ర గాయాలతో బయటపడగా వారిని హుటాహుటిన దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించారు. ఏడాది అంతా కష్టపడి అప్పులు చేసి పంటను కంటికి రెప్పలా కాచుకుని తీరా కోతకొచ్చిన సమయంలో చేనులో పండిన పంటను అమ్ముకోవడానికి మార్కెట్‌కు వెళ్లే సమయంలో ఇలా ఘోర రోడ్డు ప్రమాదం జరగడంతో రైతుల కుటుంబ సభ్యులు బోరున విలపించారు. గంటల వ్యవధిలోనే కళ్లెదుట ఉన్న తమ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంపై మృతుల బంధువులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ ప్రమాదంలో గ్రామంలో ముగ్గురు రైతులు అక్కడికక్కడే మృతిచెందడమే కాకుండ మరో ఇద్దరు రైతులు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలు కావడం పట్ల గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. భూమినే నమ్ముకున్న రైతులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం పట్ల వైసిపి,టిడిపి నాయకులు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దేశాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధాని మోదీ..!

- రూ.10.26 కోట్లతో ఆదోని రైల్వేస్టేషన్ అభివృద్ధి
- వర్చువల్ మాధ్యమంలో బటన్ నొక్కి శిలాఫలకం ఆవిష్కరణ





**ఆదోనిలీగల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** దేశాభివృద్ధికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు రాజకీయ నేతలు, రైల్వే అధికారులు కొనియాడారు. ఈ నేపథ్యంలో సోమవారం దేశవ్యాప్తంలో భాగంగా ఆదోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో నూతన ఆదోని రైల్వేస్టేషన్ ఆధునీకీకరణ, నిర్మాణానికి ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో లైవ్‌లో బటన నొక్కి శిలాఫలకాన్ని ఆరంభించారు. అనతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ అమృత్‌భారత్ స్కీం ద్వారా దేశవ్యాప్తంగా రైలే వ్స్టేషన్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం ఆదోని రైలే వ్స్టేషన్ అభివృద్ధికి రూ.10.26 కోట్లతో కొత్త రైలే వ్స్టేషన్, 3 లిఫ్ట్‌లు, ప్రయాణకుల సౌకర్యార్థం మెరుగైన సౌకర్యాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ భారీ ప్రోగ్రాంలో పలువురు రాజకీయ నేతలు మాట్లాడారు. రైల్వే ప్రయాణికుల సంక్షేమమే ప్రధాని ధ్యేయమన్నారు. ప్రధాని ఆశయాన్ని గుర్తు చేశారు. రాబోయే కాలంలో విమానాలకు ధీటుగా రైలే వ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందుకు నిదర్శనమే వందేభారత్ రైలు అని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయశాంత, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ప్రముఖ పారిశ్రామికవేత్త విట్టా రమేష్, ఆదోని రైల్వేస్టేషన్ సభ్యులు విజయ్‌కృష్ణ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ నాగరాజుగౌడ్, టీడీపీ భూపాల్‌చౌదరి, ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ, డీయస్పీ శివనారాయణ, రైల్వే అధికారులు, గుంతకల్ డివిజన్ సీనియర్ డీఈ క్రిష్టప్ప, చీఫ్ ట్రావెలింగ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ ప్రహ్లాద, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌ఎం బాషా, సూపర్‌వైజర్ త్రిభువన్, ఇంజనీర్లు తేజేశ్వరరెడ్డి, రైల్వే ఎస్ఐ గోపాల్, ఆర్‌పీఎఫ్ ఎస్ఐ లక్ష్మణ్, రైల్వే సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# సంగమ తీరాన.. కృష్ణమ్మ అందాలు..!



**కొత్తపల్లి,పిబ్రవరి26,ప్రభాతవార్త :** సప్తనదుల సంగమేశ్వరాలయం సమీపంలో సప్తనదుల సంగమ ప్రాంతంలో కృష్ణానది వంపులు తిరిగి పర్యాటకులను అకట్టుకుంటుంది. నదిలో నీటిమట్టం తగ్గిపోవడంతో కృష్ణానది సన్నని కాలువను తలపిస్తుంది ఎత్తైన కొండల నడుమ,పచ్చని పంటల మధ్య సూర్యాస్తమ సమయంలో కృష్ణానది కనువిందు చేస్తోంది. ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల పరిధి లోని భక్తులు కృష్ణా నదిలో స్నానాలు ఆచరించి ఇక్కడ కొలువైన వేపదారు శివలింగాన్ని దర్శించుకుంటారు.

# నేటి నుంచి టెట్ పరీక్షలు..!

- 7,675 మంది అభ్యర్థులు హాజరు : డిఈఓ



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో ఈనెల 27 నుంచి మార్చి 6వ తేది టెట్ పరీక్షలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో టీచర్ ఎలి జబులిటి టెస్ట్ 2024 పరీక్షలకు 4 సెంటర్లను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశామని ఇందులో 7,675 మంది పరీక్ష రాసేందుకు అన్నిఏర్పాట్లను చేశామన్నారు. రాష్ట్రస్థాయి పరిశీలకురాలు వయోజన విద్యా డైరెక్టరు గంగా భవానీ పర్యవేక్షణలో ఈపరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లా డిఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అభ్యర్థులు ఏదైనా సందేహాలు వుంటే సహాయం కోసం ఈనంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఉప విద్యాశాఖాధికారి మహబూబ్ బేగ్ 9440360042 నంద్యాల సాంకేతిక సమస్యల కోసం కార్యాలయంలోని ఏఎస్ఓ ఖైజర్ అహమ్మద్ సెల్ 8179855575 రోజువారి హాజరు పర్యవేక్షణ కోసం సిబ్బంది లక్ష్మీ నారాయణ సెల్ 9063660385ను సంప్రదించాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టిక్కెట్ నందు కనబరిచిన సూచనల ప్రకారం పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలన్నారు. హాల్‌టిక్కెట్‌లలో ఏమాత్రం పొరపాట్లు జరిగినా వారే బాధ్యులు అవుతారన్నారు. పరీక్షకే హాజరయ్యే అభ్యర్థులు హాల్‌లిక్కెట్‌తో పాటు రెండు పాస్‌ఫోటోసైజు ఫోటోలు, గుర్తింపుకార్డుల్లో పాన్‌కార్డు, ఓటర్‌కార్డు, అధార్‌కార్డు, రేషన్‌కార్డు, కళాశాల ఇచ్చిన ఐడికార్డు తీసుకురావాల న్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరుకు పరీక్షలు నిర్వహిస్తారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, క్యాలిక్‌లెటర్లు, ట్యాబ్‌లు ఎలాంటి పరికరాలు తీసుకు రాకూడదన్నారు. ఇదంతా కంప్యూటర్ బేస్డ్‌పరీక్షగానే ఉంటుందన్నారు. హాల్‌టిక్కెట్‌ను అన్ లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షసెంటరకు తీసుకురావా లన్నారు. నిబంధనలు పాటించని అభ్యర్థులపై చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

# మార్చి 3న పల్స్ పోలియో

: కార్యక్రమం విజయవంతం చేయండి

**కర్నూలు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మార్చి 3వ తేదిన జరిగే పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా 0-5 సం.ల చిన్నారులకు పల్స్ పోలియో టీకాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు తెలిపారు. సోమవారం స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం అనంతరం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో పై టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ 0-5 సం.ల వయస్సు ఉన్న చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో టీకాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం మార్చి 3వ తేది ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అన్ని పల్స్ పోలియో బూత్‌లలో పల్స్ పోలియో టీకాలు అందజేయుటకు గాను విద్యా శాఖ, వైద్య శాఖ సమన్వయం చేసుకొని చిన్నారులకు పల్స్ పోలియో టీకాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనివార్య కారణాల వల్ల 3వ తేది పల్స్ పోలియో టీకాలు వేసుకొని చిన్నారుల కోసం అశా/ఎఎన్‌ఎం సిబ్బంది ద్వారా మార్చి 4, 5 తేదీలలో ఇంటింటికి తిరిగి వారికి కూడా పల్స్ పోలియో టీకాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రామ గిడ్డియ్య, డిఐఓ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్పందన అర్జీలను త్వరగా పరిష్కరించండి



**కర్నూలు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించాలన్నారు. స్పందన అర్జీలను తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేసి అర్జీదారుడికి అక్నాలెడ్జ్మెంట్ అందజేయాలన్నారు. అదే విధంగా వచ్చిన దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణకు గాను విధులు నిర్వహించే ఉద్యోగుల ఎపిక్ కార్డు, పోలింగ్ బూత్ వివరాలను గూగుల్ షీట్ లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు నాగప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొట్నాల శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ భూమిపూజ పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని దంపతులు



**బనగానపల్లె, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణం కొండపేటలోని అతి పురాతన ఆలయం కొట్నాల శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయం టీటీడీ సహకారంతో రూ.6కోట్లతో నూతనంగా పునర్నిర్మాణ కార్యక్రమానికి సోమవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఆయన సతీమణి కాటసాని జయమ్మ,ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎ ర్రబోతుల పాపిరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు భూమిపూజ నిర్వహించారు.ముందుగా అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాస్త్రోక్తంగా వేదమంత్రాల మధ్య భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో అతి పురాతనమైనటువంటి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నేడు శిథిలావస్థకు చేరుకోవడంతో నాటి టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సహకారంతో ఆలయ పునర్నిర్మాణం కొరకు రూ.6కోట్ల నిధులు మంజూరు కావడం జరిగింది.బనగానపల్లె పట్టణ ప్రజల,దాతల సహాయ సహకారాలతో కార్పస్ ఫండ్స్ చెల్లించి మొదటి దశలో రూ.2కోట్ల నిధులతో ఆలయ భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దశల వారిగా రూ.6కోట్ల ఈ ఆలయం సుందరంగా తీర్చిదిద్దం జరుగుతుందని చెప్పారు.బనగానపల్లె నియోజకవర్గంలో అన్ని మతాల వారికి సమన్యాయం చేయడం జరిగిందని బనగానపల్లె నియోజకవర్గంలో ఏ నాయకుడు కష్టపడేవారో తెలుసుకోవాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ గాధంశెట్టి రవికుమార్,సతీమణి డాక్టర్ గీతా,గాధంశెట్టి వేణుగోపాల్,యాగంటిదేవస్థానం పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,బనగానపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ దీవెనమ్మ, భానుముక్కల పరపతి సహకార సంఘం అధ్యక్షులు నీలిశ్రీనివాసులు,సమరసత సేవా సమితి జిల్లా అధ్యక్షులు లాయర్ మాధవరెడ్డి,అశ్వర్థరెడ్డి,నూకల వెంకటసుబ్బయ్య,గుండా బాలాజీ,కాపులపల్లె తులసిరెడ్డి, ఐ.వి.వెంకటేశ్వరరెడ్డి,వసువల సుబ్బ సత్యనారాయణ,శ్రీరామ సుబ్రహ్మణ్యం, హనుమానయ్య, బింగిమల్ల పవన్,చిరంజీవి,శ్రీకాంత్,పైపుల రామచంద్రారెడ్డి,కంకర రామచంద్రారెడ్డి,పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి,నల్లగట్ల వెంకటేశ్వర్లు, పి.వి.గోపాల్, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, బనగానపల్లె పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్నాళ్లుగానో.. వేచిన వేళ..!

- నూతన ధ్వజస్తంభ, శిఖర ప్రతిష్ట...
- తరలివస్తున్న ఆడపడుచులు



గత గాలిగోపురం

**మిడుతూరు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** ఎన్నాళ్లుగానో వేచిన వేళ, వందల సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న శుభవేళ, తలివస్తున్న ఆడపడుచులు, ప్రతి ఇంట పండగ, 108 తిరుమలలో ఒకటిగా పేరుపొంది తెలుగు సంవత్సరాది పండగనాడు సూర్యాస్త సమయంలో సూర్యకిరణాలు స్వామివారి పాదాలు తాకే ప్రసిద్ధ విశిష్టమైనటువంటి వైష్ణవ చారిత్రాత్మక దేవాలయమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి నిలయం. ఎన్నో తరాలుగానూ ఎదురుచూస్తున్న సంపూర్ణ గాలి గోపుర నిర్మాణం, గ్రామస్తుల కోరిక సహకారమైన శుభ ఘడియలు. మండలకేంద్రమైన మిడుతూరులో ఎంతో విశిష్టత ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మకమైన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయానికి నూతన ధ్వజస్తంభ, గాలి గోపురం ప్రతిష్ట, ప్రారంభోత్సవ పండగ ఆరంభం. ఈ దేవాలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. దేవాలయానికి దాదాపు 117 ఎకరాల మాన్యంఉంది. అంతేగాకుండా స్వామి అమ్మవార్లకు సేవ చేసే ప్రతిఒక్కరికీ మాన్యాలు నాన్నాయి. పల్లకిమోసే వారికి, నాయి బ్రాహ్మణులకు, రజకులకు, ఆయుకట్లకు, మావిడాకులు తెచ్చే వారికి దేవాలయాలను పరిశుభ్రం చేసే వారికి, దూదేకుల వారికి, ఇలా స్వామికి చేసే ప్రతిఒక్కరికీ ప్రత్యేక మాన్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఉచితంగా ఎవరు సేవ చేయకుండానే, ఇలా మాన్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే పురాణాల ప్రకారం ద్వాపరాంతం, కలియుగ ఆరంభంలో 108 శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయాలు ఒకేసారి నిర్మాణం చేపట్టడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని పురాణలు తెలుపుతున్నాయి. వ్యాసుడు కుమారుడుసుఖమహర్షి వచ్చి శాపం విముక్తి కోసం ఏడు రోజులు భాగవతం చెబుతాడు. అనంతరం నాగులచవితి అధిపతి అయిన తక్షకుడు బ్రహ్మ వేషంలో వెళ్లి పరీక్షిత్తు మహారాజును కాటు వేసి చంపుతాడు. సర్పయాగ పక్షాలన కోసం జనమేజయ మహారాజు ద్వాపరాంతం కలియుగ ఆరంభంలో 108 శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయాల నిర్మాణాలకు శ్రీకారం చుడతారు. విజయనగర రాజులకాలంలో జీర్ణోద్ధరణ కలిగి నిత్య పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. దీంతోకాలక్రమేనా మిడుతూరు శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయం సుప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి పొందింది. అదేవిధంగా అత్యంత విశేష ఏమిటంటే ప్రతి యేడాది ఉగాది పండగ పర్వదినాన సూర్యాస్తమయంలో శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి పాదాలను సూర్యకిరణాలు తాకే అద్భుత దృశ్యం భక్తులకు కనువిందు చేస్తుంది. ఇంతటి విశిష్టమైనటువంటి చరిత్ర కలిగి

2లో

# రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి



**చాగలమర్రి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** రాష్ట్రం బాగుపడాలంటే మళ్లీ ముఖ్యమ ంత్రిగా చంద్రబాబు నాయుడు రావాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు.సోమవారం స్థానిక చాగలమర్రి పట్టణంలోని కూలూరు రస్తా భవానీనగర్‌లోని జగ్గిగారి మహబూబ్ బాషా,దూదేకుల షరీఫ్,అద్దం ఉసేన్, షేక్ మాబు,ముల్లా మహబూబ్ బాషా,మహబూబ్ బాషా,షేక్ నాయబ్ రసూల్, బొల్లవరం మహబూబ్ షరీఫ్,షేక్ షావుద్దీన్, గొడిగనూరు దస్తగిరి,ఫరూక్, ఎన్.దస్తగిరి, రహీం,బికారి, ఉసేన్‌బాషా, మాబాషా, సుబ్రహ్మణ్యం ఆచారి,అబ్దుల్లాతోపాటు మరో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి.పార్టీలో చేరుతున్న వారిని భూమా అఖిలప్రియ,భార్గవ్‌రామ్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉద్యోగాలులేక యువత తీవ్రంగా నష్టపోయారని, రాష్ట్రానికి ఒక పరిశ్రమ కూడా తేలేని చేతకాని ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి మాట ఊసేలేదన్నారు.అందువల్లనే ఈ రోజు వైసీపీ సానుభూతిపరులు తెలుగుదేశం పార్టీ

2లో

# వెండి రథోత్సవంలో శ్రీస్వామిఅమ్మవార్లు



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి26,ప్రభాతవార్త** శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హారతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు, అర్చకస్వాములు, వేద,ఆగమ పండితులు పాల్గొనా న్నరు.

# అనామకులకు టిక్కెట్ ఇస్తే .. ఎలా...?

- కోట్లతో సంప్రదింపులు లేకుండానే ఎంపిక
- 28 న బాబుతోనే తేల్చు కుంటాం ..!
- రాష్ట టీడీపీ మహిళా అధికార ప్రతినిధి సి.బి లత



**కోడుమూరు,ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ః** అనామకులకు టిక్కెట్లు ఇస్తే కోడుమూరు అసెంబ్లీ స్థానంలో పచ్చజెండా ఎగురుతుందా..? అని రాష్ట్ర టీడీపీ మహిళా అధికార ప్రతినిధి సి.బి లత, కోడుమూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు జులకల్ సుధాకర్‌రెడ్డి, ఆదిత్యారెడ్డి, సుందర్‌రాజులు తేల్చిచెప్పారు. కోడుమూరు టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిపై నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీ నుంచి ఎంపికైన దస్తగిరి అంటే ఎవరో..? మాకు తెలియదు, ఆ వ్యక్తికి పార్టీలో సభ్యత్వం కూడా లేదు, పార్టీ కార్యక్రమాలకు ఏనాడు రాలేదు.., అలాంటి వారిని ఇక్కడ నుంచి పోటీ చేస్తే ఎలా గెలుస్తారన్నారు. గత ముప్పై ఏళ్ల నుంచి తెలుగు దేశం పార్టీని నమ్ముకొని పార్టీ కోసమే జీవితం అర్పించిన ఆకే పోగు ప్రభాకర్‌కు టిక్కెట్‌ను ఇవ్వకుండ నమ్మకద్రోహం చేయడం సరైంది కాదన్నారు. పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై కోడుమూరు కోట్ల వర్గీయులు అంతా తీవ్ర స్థాయిలో అక్కస్సును వెళ్లగక్కారు. ఈ నియోజకవర్గంలో ఎంతో రాజకీయ చరిత్ర కల్గిన కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డితో మాట మాత్రంగా కూడా చెప్పకుండా నిర్ణయం తీసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయంపై తామంతా ఈ నెల 28న అధినేత దగ్గరే తేల్చుకుంటామన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో ప్రతి సారి కొత్త వారికి టిక్కెట్లు ఇవ్వడం వల్ల ఓటమి పాలవుతొందన్నారు. గత 2019 ఎన్నికల్లో కూడా ఎక్కడో ఉన్న బూర్ల రామాంజినేయులను ఇక్కడి నుంచి పోటీ చేయించి ఘోరంగా ఓటమి చెందిన విషయాన్ని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అప్పుడే మరిచారాన్నారు. ప్రతి ఎన్నికల్లో కొత్త అభ్యర్థుల ఎంపికతోనే ఇక్కడ పచ్చ జెండా పాగ వేయలేక పోతుందన్నారు. పార్టీలో సుధీర్ఘ కాలం నుంచి పని చేసిన ఆకే పోగు ప్రభాకర్‌కు ఇస్తే వచ్చే ఎన్నికల్లో కోడుమూరులో పచ్చ జెండాను ఎగరడం ఖాయమన్నారు. ఈ విషయంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తక్షణమే కోడుమూరు అభ్యర్థిని మార్చక పోతే తామంతా పార్టీకి రాజీనామాలు చేయడానికి సిద్ధం అని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉండే టీడీపీ శ్రేణులు పార్టీని వీడే సూచనలు కనిపిస్తున్నాయన్నారు.

## వైభవంగా భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్ట వేడుకలు



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్న తుంబళం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కురువల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలు సోమవారం కురువ సోదరులు వైభవంగా జరుపుకున్నారు. విగ్రహానికి ప్రధాన అర్చకుల చేత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రజలు భక్త కనకదాసు విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసిపి ఎంపి గోరంట్ల మాధవ్, యువనేత ప్రదీప్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ముత్తమ్మ, కెపి యల్లప్ప, బ్రహ్మయ్యలు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం టిడిపి ఇంచార్జ తిక్కారెడ్డి, రమాకాంత్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, రాఘవేంద్రరెడ్డి, ఉలిగయ్య, రామకృష్ణారెడ్డి, వీరేష్‌గౌడ్, నరసింహులు, దశరథరాముడులు విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొని కురువ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కురువలు భక్త కనకదాసు అడుగుజాడల్లో నడిచి అన్ని రంగాల్లో రాణించాలని ఇరుపార్టీల నాయకులు కోరారు.

## వాహనాల రికార్డులు తప్పని సరిగా ఉండాలి



**వెలుగోడు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** వాహనాలపై వెళ్ళేవారు తమకు సంభంధించిన రికార్డులను తప్పని సరిగా దగ్గర పెట్టుకోవాలని వెలుగోడు ఎస్సై భూపాలుడు తెలిపారు. సోమవారం ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహనాలపై అతివేగంగ వెళ్ళరాదని, మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, హెల్మెట్ ధరించాలని, రికార్డులు లేకుండా వాహనలు నడిపితే చలానా విధించడం జరగుతుందని ఆయన తెలిపారు.

## శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామి ఆలయంలో హోమం



**పగిడ్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం లక్ష్మాపురం శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి, ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠాకార్యక్రమంలో భాగంగా సోమవారం దేవాలయ అర్చకుడు జి.వంశీమోహన్, ప్రతిష్ఠా చార్యులు వై.బాలకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం ప్రాతఃకాలపూజ, యంత్రవిగ్రహపంచామృత అభిషేకం, జపాలు, ప్రధానదేవతా హోమములు, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగము, ప్రదోషకాలపూజ, మూల మూర్తుల హోమాలు, జలాధివాసంగహోమము, జలాధివాసము, మంగళ హారతి, తీర్థప్రసాదవినియోగము, వేత స్వస్తి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హోమంలో దంపతులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేయాలి



**నందికొట్కూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** వికలాంగుల హక్కుల చట్టం 2016ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని దివ్యాంగుల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం దివ్యాంగుల సమస్యలను పరిష్కారించాలని కోరుతు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల కుల పోరాట సంఘం నయకులు ఎం.నాగన్న, చంద్రశేఖర్, శ్రీనువాసులు మాట్లడుతు నందికొట్కూరు మున్సిపాల్టి పరిధిలో 2004లో దివ్యాంగులకు కేటాయించిన ఇంటి స్థలాలకు శాశ్వత హక్కు కల్పించాలి, ప్రతి దివ్యాంగునికి అంత్యోదయ కార్డు మంజూరు చేయాలి, కుటుంబాలకు ఉచిత విద్యుత్, ప్రతి ఆరు నెలలకు ఒకసారి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి, దివ్యాంగుల పింఛన్‌ను రూ.10 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. దివ్యాంగులకు ప్రజా సంఘాల నాయకులు ఎం.నాగేశ్వరరావు, రైతు సంఘం ననాయకులు ఓబులేష్, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - డాక్టర్ మోహన్



**పగిడ్యాల, ఫిబ్రవరి 26, ప్రభా తవార్త :** పగిడ్యాల మండలంలో మార్చి 3వతేదీ అదివారం నిర్వ హించే పల్స్‌పోలియో కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలనీ పగిడ్యాల ప్రాథమిక అరోగ్య కేంద్రంవైద్యాధికారి డాక్టర్ మోహన్ అన్నారు. స్థానిక ఆరోగ్యకేంద్రం లోని సమావేశభవనంలో సోమవారం పల్స్‌పోలియో కార్యక్రమంపై సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ మాట్లాడుతూ జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి పోలియో రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చవలసిన బాధ్యతవుందన్నారు. ఆశావర్కర్లు అంగనావడీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కూడా గృహాలను సందర్శించి ఐదు సంవత్సరాల పిల్లలు ఎంతమందిఉన్నారనీతెలుసుకోవాలన్నారు. పోస్టర్లు బ్యానర్లు, స్టిక్కర్లు సచివాలయం పరిధిలో సబ్‌సెంటర్ పరిధిలో జనస మూహముగల ప్రదేశాలలో అతికించాలనీ అదేవిధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. మార్చి 4, 5 తేదీలలో గృహాలను సందర్శించి పోలియో చుక్కలు వేయించవలసిందిగా కోరవలసినబాధ్యత ఎంతైనావుందన్నారు. ఈ కార్యక్రమలో వైద్యాధికారులు డాక్టర్ మోహన్, డాక్టర్ అనిల్‌కుమార్, సిహెచ్‌ఓ రామగుర్రప్ప, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్‌వైజర్లు, ఎల్‌హెచ్‌వి లు సిడిపిఓ, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నీటి కోసం విద్యార్థుల పాట్లు

### పాఠశాల బయట కుళాయిల వద్ద విద్యార్థులు

**చాగలమర్రి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** మండలంలోని ముత్యాలపాడు ఎస్పీజీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో తాగేందుకు నీరు సరిగా రాకపోవడంతో పాఠశాల బయట రహదారి పైకి వచ్చి కుళాయిల వద్ద ఇబ్బందులు పడుతున్నారు. ఈ విద్యార్థులకు పాఠశాలలోనే సదుపాయాలుకల్పించాలనివిద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



## 28న మస్తాన్‌వలి స్వామి ఉరుసు ఉత్సవాలు

**దేవనకొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో వెలసిన హాజరత్ దివానే మస్తాన్ వలి స్వామి ఉరుసు ఉత్సవాలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నట్లు గ్రామపెద్దలు, నిర్వాహకులు సోమవారం విలేకర్లకు తెలిపారు. 28న బుధవారం స్వామి వారి గంధం, 29న గురువారం ఉరుసు, మార్చి 1న శుక్రవారం జియారత్ వంటి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలియజేశారు. మస్తాన్‌వలి స్వామి ఉరుసు ఉత్సవాలలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని కోరారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి



**హొళగుంద, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏపి రైతుసంఘం, జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హామన్, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ఏఐటియుసి, సిఐటియు, రైతుసంఘం, ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో సోమవారం దేశవ్యాప్తంగా చేపట్టిన బైక్, ట్రాక్టర్, ఆటో ర్యాలీలో భాగంగా హొళగుంద మండల కేంద్రంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాన నరేంద్రమోడీ రైతాంగ ఉద్యమం సందర్బంగా రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పిస్తామని స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తే హామీ ఇచ్చి ఏడాది గడిచినా హామీ నెరవేర్చనందున రైతులు పంజాబ్, హర్యాన రాష్ట్రాల నుండి వస్తున్నటువంటి రైతులను అడ్డుకునేందుకు సరిహద్దులో పోలీస్ బలగాలని మిలిటరీ దళాలని పెట్టి రైతులపై సౌండ్ బాంబులు, కాల్పులు జరిపి ఐదు మంది రైతులను బలిగొన్నారన్నారు. తక్షణమే రైతుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న, ఏపి రైతుసంఘం మండల కార్యదర్శి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, సిపిఐ, సిపిఎం రైతుసంఘం నాయకులు, ఆటో యూనియన్ నాయకులు మోదిన్, షాబీర్ అషెన్ భాష, పీ రాజా, బాబా, మస్తాన్‌వలి, మల్లయ్య తదితరులున్నారు.

## పాఠశాల పూర్వపు విద్యార్థిక్రీడాకారులకు ఉచితంగా క్రీడాదుస్తులు పంపిణీ



**పగిడ్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** పగిడ్యాల జెడ్పీపాఠశాల పూర్వపు విద్యార్థి జక్కుల చంద్రశేఖర్ తండ్రి కీ.శే. ఎస్ జక్కుల ప్రసాదరావు జ్ఞాపకార్థం 12మంది కబడీ క్రీడాకారులకు రూ.8000లు విలువచేసే క్రీడాదుస్తులను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మదుసూధనరావు చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు పగిడ్యాల జెడ్పీపాఠశాల పూర్వపు విద్యార్థులు పాఠశాలమీదఉన్న అభిమానంతో క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేయడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా జక్కుల చంద్రశేఖర్‌కు పాఠశాల ఉపాధ్యాయబృందంచే దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్ఏ రషీద్‌మియ్యా, సుదర్శన్‌రెడ్డి, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, కోచ్ శివ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక వ్యతిరేకి మోడీ ప్రభుత్వ వైఖరి నశించాలి



**దేవనకొండ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** రైతు కార్మిక వ్యతిరేక నరేంద్రమోడీ వైఖరి నశించాలని, ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో అమరుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం ప్రకటించాలని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి నరసరావులు డిమాండ్ చేశారు. సోమవారం దేవనకొండ నందు ఢిల్లీలో రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా వామపక్షాల రైతు సంఘం కార్మిక సంఘాల ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక బస్టాండ్ నందు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతులకు, కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రాణాలు పోయిన రైతు కుటుంబాలకు కేంద్రప్రభుత్వమే భాద్యత తీసుకుని మెరుగైన పరిహారం ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పునాదులు పిలిపివేలతో పీకేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు కృష్ణ, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బడేసాబ్, రైతుసంఘాల నాయకులు శేఖర్, నరసింహులు, హనుమంతు, మహేష్, వీరాంజనేయులు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు మధు, భాస్కర్, రామాంజి, రవి, కార్మిక సంఘాల నాయకులు బడేసాహెబ్, రంగడు, రాయుడు, బండ్లయ్య, రాముడు, రంగస్వామి, రంగన్న, రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆదోని క్రీడాకారుడు ఎంపిక



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి26, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అరుణ్‌జ్యోతినగర్ కాలనీకి చెందిన ఫిలిప్స్ కబడ్డీ టీం ప్లేయర్ ఈరన్న (దుబ్బ) కుమారుడుబి.అరుణ్‌కుమార్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 25వ తేదీన కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో ఎంపికలు నిర్వహించారు. మొత్తం 50 మంది ప్లేయర్స్ పాల్గొన్నారు. ఇందులో కర్నూలు టీం తరపున 12 మంది ప్లేయర్స్‌ను ఎంపిక చేశారు. 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వచ్చే నెల మార్చి 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నెల్లూరు జిల్లా కొవ్వూరులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరుగుతాయి. అరుణ్‌కుమార్‌ను ఎంపిక చేసినందుకు కర్నూలు సెక్రటరీ ఆర్.సుభకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషనన తరపున అమర్ ప్రకాష్, మారి రామంజి, జయరామ్, దుబ్బ గోపీ, నాగరాజు, రవి, గోవింద్‌రాజు అభినందనలు తెలిపారు.

## అప్రెంటిస్ విధానం రద్దుచేయాలి

### -మధ్యంతర భృతి ప్రకటించాలి-ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలు



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఇచ్చిన మాటను ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏఒక్కటి అమలు చేయలేదని ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పోతురాజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సుబ్బన్న, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్‌నాయక్‌ల అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఉద్యమాల ద్వారా రద్దుచేసుకున్న అప్రెంటిస్ విధానాన్ని తిరిగి ట్రైనింగ్ పేరుతో ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ఉద్యమాలను అణిచివేసే దిశగా ఉద్యోగులకు ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం మంచిదికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని పెడింగ్ డిఏలను వెంటనే చెల్లించాలని ఎపిజిఎల్ఐ బాండ్లకు చెల్లింపులు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, దేవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలోపు పనులు పూర్తిచేయండి



**కొత్తపల్లి, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** నిర్ణీత సమయంలోపు పనులు పూర్తిచేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌వో కాంతారావు నాయక్ వైద్యసిబ్బందికి సూచించారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆశాకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మార్చి 3 నుంచి జరగబోయే పల్స్‌పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ వారి పరిధిలోని 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులకు ప్రతి ఒక్కరికి తప్పకుండ పోలియోచుక్కలు వేయించాలన్నారు. పీఎంఎంవై ధరఖాస్తులు ఏవైన పెండింగ్ లో ఉంటే త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పీహెచ్ సీ వైద్యాధికారి దీపానాగవేణి, సిహెచ్‌ఓ బాలకృష్ణయ్య, ఏఎన్ఎం జ్యోతి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు ఎస్సైగా హనుమంతయ్య



**గూడూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** గూడూరు ఎస్సైగా హనుమంతయ్య సోమవారం పదవీ భాద్యతలు తీసుకు న్నారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై పీరయ్య బదిలీపై కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్బంగా ఎస్సై హనుమంతయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహి ంచేదుకు అన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రత చర్యలపై ఎప్పటికప్పుడు నిఘఉంచి ప్రజలకు ప్రశాంత వాతవర్ణం కల్పిస్తామన్నారు.

## ఆర్టీసిలో అద్దె బస్సులకు టెండర్లు

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలోని ఆర్టీసికి సంబంధించిన పలు డిపోల్లో 20 అద్దెబస్సుల కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి రజియా సుల్తానా, పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ సింగ్‌లు తెలిపారు. పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, నాన్ ఏసి స్లీపర్ బస్సుల కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు. జిల్లాలోని ఆళ్లగడ్డ డిపోకు 4, ఆత్మకూరు డిపోకు 2, బనగానపల్లె డిపో 3, నంద్యాల డిపోకు 8, నందికోట్కూరు డిపోకు 2, కోవెలకుంట్ల డిపోకు 1 బస్సులను కేటాయించారు. అద్దె బస్సుల వివరాల కోసం బస్సుటైపు, రూట్, డైలి కిలోమీటర్లు, సెక్యూరిటి డిపాజిట్ కావాల్సిన బస్సు మోడల్, బస్సుమోడల్, బస్సు బాడీ సిట్ అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు. ధరఖాస్తులను ఏపీఎస్‌ఆర్‌టిసి అన్‌లైన్‌లో స్వీకరిస్తామన్నారు. టెండర్లు దాఖలు చేయడానికి మార్చి 6న అఖరుతేదిగా నిర్ణయించారు. టెండర్లు ఓపెన్ చేయడానికి మార్చి 14న సమావేశాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

## మాచానికి మాకు వద్దు...బీవీకే సపోర్టు



**నందవరం, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః** బిసి క్యాటగిరి పేరుతో నియోజకవర్గాన్ని మోసగిస్తున్నారని మాచాని సోమనాథ్ మా నియోజకవర్గానికి వద్దని మా సపోర్టు బివి జయనాగేశ్వర్‌రెడ్డికే నని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఈరన్నగౌడ్, మండల సీనియర్ నాయకులు గురురాజరావు దేశాయ్, క్లస్టర్ ఇంచార్జ్ కాసీం వలి, మండల కనీ వ్వనర్ చిన్నరాముడులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన నందవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లోని అట్టడుగు బీద, బలహీనవర్గాలు అభివృద్ధి చెందాలన్న ఒక్క బివి కుటుంబంతోనే సాధ్యమన్నారు. సుమారు 40 సంవత్సరాల నుండి ఎమ్మిగనూరు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తు ఉన్నటువంటి కుటుంబాన్ని వదలి టిడిపి సభ్యత్వం లేని వ్యక్తులకు అభ్యర్థిగా ప్రకటిస్తున్నారని ప్రచారాలు జరుగుతున్నాయని ఈప్రచారాలన్ని వట్టివే అన్నారు. రెండవ విడత ప్రకటనలో ఖచ్చితంగా బివి జయనాగేశ్వర్‌రెడ్డికే టిక్కెట్ వస్తుందని జిల్లాలోనే కనివిని ఎరుగని మెజార్టీతో బివిని గెలిపించు కుంటామన్నారు. ఈకార్యక్రమంలో ధర్మాపురం గోపాల్, కైరవాఆడి వీరేష్, మిట్టసాపురం వీరేష్, పెద్దకొత్తిలి అదిశేషు, నాగలదిన్నె ఈరన్న, పులిచింత షరీఫ్, నందవరం నల్లంగి మల్లిఖార్జున గౌడ్, జగదీష్, రైమాన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలో అనంతపురం సభకు తరలివెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** జిల్లాకేంద్రమైన అనంతపురంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణ సభకు మంత్రాలయం నియోజకవర్గంనుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు బయలుదేరి వెళ్ళారు. నియోజకవర్గంలోని కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం తదితర నాలుగు మండలాల నుండి కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో వెళ్ళారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిస్వామి ఆధ్వర్యంల ఈ సభకు తరళివెళ్ళారు. సుమారు 30 వాహనాలలో 500 మంది కార్యకర్తలు ఈ కాంగ్రెస్ పార్టీ సభకు బయలుదేరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని గోపిస్వామి తెలిపారు. పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డి, డిసిసి అధ్యక్షులు బాబురావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## కంబదహాలులో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట వేడుకలు



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కంబదహాలు గ్రామంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి విగ్రహ ప్రతిష్ట వేడుకలు సోమవారం వాల్మీకి సంఘం ఆద్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా నూతన విగ్రహానికి ప్రధాన అర్చకుల చేత ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, వాల్మీకి సోదరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వేడుకల సందర్బంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు వై ప్రదీప్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, యువనేత సాయికిరణ్‌రెడ్డిలు వాల్మీకి విగ్రహ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే టిడిపి ఇంచార్జ తిక్కారెడ్డి, రామాకాంత్‌రెడ్డి, బసలదొడ్డి ఈరన్న, రాఘవేంద్రరెడ్డి, ఉలిగయ్య, రామకృష్ణారెడ్డి, దశరథరాముడులు విగ్రహ వేడుకలకు హాజరయ్యారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ గ్రామమంతా ఐక్యంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట వేడుకలు జరుపుకోవడం పట్ల ఇరు పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వాల్మీకి సంఘం నాయకులు మల్దకల్ మురళీకృష్ణ, మునెప్ప, నరసప్ప పాల్గొన్నారు.

## జల్‌జీవన్ పనులలో ఎలాంటి అవినీతి జరగలేదు -సర్పంచ్



**నందికొట్కూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో జల్‌జీవన్ పనులలో అవినీతి జరిగిందని కొన్ని పేపర్లలో (వార్తకాదు) రావడం జరిగిందని అయితే అందులో ఎలాంటి వాస్తవం లేదని ఇదంత ప్రతిపక్ష నాయకులు చేస్తున్న కుట్రఅని గ్రామ సర్పంచ్ జి.రవియాదవ్ తెలిపారు. సోమవారం గ్రామంలో ప్రజలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు జల్‌జీవన్ మిషన్ కింద రూ.37లక్షలతో పనులు చేపట్టడం జరిగిందని ఇందులో రూ.6.లక్షలకు పైగా జిఎస్టీకి పోయిందని, జల్‌జీవన్ మిషన్ వచ్చిన సమయంలో గృహాస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఉన్న నిధుల వరకు 6కి.మీ వరకు పైపులైన్ వేశామని 2 కి.మీ.నుండి నీటిని ఓ.హెచ్.ఎస్.ట్యాంక్‌కు నీటిని సరఫరా చేశామని కేవలం ఇళ్ళకు కొళాయి కనెక్షన్ మాత్రమే ఇవ్వాల్సి ఉండగా గ్రామస్తులు చెల్లించాల్సిన కాంట్రిభ్యూషన్ కింద వారు స్వచ్ఛంధగా సొంత ఖర్చులతో కొళాయి కనెక్షన్ వేయించుకున్నారని, దీంతో గత కొన్ని ఏళ్లుగా నీటి కోసం పడుతున్న కష్టాలు తొలగిపోయాయన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా గిట్టనివారు ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకోవాలని, అందరి సహకారంతో కోట్లాది రూపాయలతో గ్రామాభివృద్ధి చేశానని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాలు వద్దని ప్రజలకు వాస్తవాలు తెలిపేందుకు సమావేశం నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## 17వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**మద్దికెర, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో హెచ్‌పి పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న భూమిలో కేవలం ఎస్‌సి, ఎస్‌టి కుటుంబ సభ్యులకు మాత్రమే ఇంటి పట్టాలు పంపిణీ నిర్వహించాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 17వ రోజుకు చేరుకుంది. ఈ రిలేనిరాహార దీక్షకు మద్దతుగా జైభీమ్ మండల అధ్యక్షుడు గద్దల రాజు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కనికరం లేని ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయన్నారు. పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ అభివృద్ధిని దూరం చేస్తుందన్నారు. గతంలో ఇదే స్థలంపై అధికారులు పట్టాలు పంపిణీ చేసినప్పటికీ ఇతరులకు మరల పట్టాలు ఏ విధంగా పంపిణీ చేస్తారన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలను పట్టించుకోని ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసిపినే అని అన్నారు. త్వరలో వీరికి న్యాయం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమేనని ఆయన ప్రకటించారు. దీక్షలో ఏపి ఎమ్మార్పీఎస్ నాయకులు పారా రాఘవేంద్ర, మేళం సుంకన్న, గుత్తి రాజు, ప్రభాకర్, సంజీవ, రాజశేఖర్, మలికేసిన పల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి



**హొళగుంద, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని యువనేత ఎస్‌కె గిరి అన్నారు. సోమవారం గుంతకల్ పట్టణం గోపి బ్లడ్ బ్యాంక్ నందు నగర డోన గ్రామానికి చెందిన గర్బవతి వసంతకు రక్తదానం అవసరం కావడంతో బి నెగిటివ్ రక్తదానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కన్నా రక్తదానం గొప్పదని ఆపదలో ఉన్న వారికి ప్రతిఒక్కరికి రక్త సాయం చేస్తామని రక్తం పొలంలో పండదు.. ఫ్యాక్టరీలో ఉత్పత్తి కాదు..కేవలం మనుష ద్వారానే రక్తం దొరుకుతుం దన్నారు. కావున ప్రతిఒక్కరు ఒకరికొకరు సహాయం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు 25సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిమల్ల, హనుమంతు, తిప్పయ్య, హసన్ తదితరులున్నారు.

# "రహదారుల పక్కనే రాళ్ల కుప్పలు.."

- నాపరాళ్ల పరిశ్రమ యజమానుల ఇష్టారాజ్యం
- రోడ్డుకిరువైపులా నాపరాళ్ల వేస్టేజీ వదులుతున్న వైనం
- కుచించుక పోతున్న జాతీయ రహదారి 544డి
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికారులు







**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలో ప్రధాన రహదారుల పక్కనే రాళ్ల కుప్పలు వెలుస్తున్నాయి. ఇవి చివరకు కృత్రిమ కొండలు మారుతున్నాయి. ప్రమాదాలకు నిలయంగా మారుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. అనంతపూర్ - అమరావతి జాతీయ రహదారి(ఎన్‌హెచ్-544డి)గా గుర్తింపు పొందిన నెల్లూరు-ముంబై హైవేపై ఈ నాపరాతి బాదు గుట్టలు కొండలుగా మారుతున్నాయి. అధికారుల అలసత్వం, స్వార్థ పరుల నిర్లక్ష్యం కారణంగా ప్రధాన రహదారుల్లో రాళ్ల కుప్పలు వెలుస్తున్నాయి. నాపరాళ్ల పరిశ్రమలకు సంభందించిన కొందరు స్వార్థపరులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం వాహనచోదకుల ప్రాణాలు బలిగొంటుంది. ఈ తంతు ఎక్కడో మారుమూల ప్రాంతంలో జరుగుతుందనుకుంటే పొరపాటే. మండలంలో ప్రధాన రహదారియైన నెల్లూరు-ముంబై హైవే, ఎన్‌హెచ్-544డి కి ఇరువైపులా నాపరాళ్ల గుట్టలు దర్శనమిస్తున్నాయి. పరిశ్రమల్లో లభించే టన్నుల కొద్ది వేస్టేజీని రహదారుల పక్కనే వేస్తుండడంతో రహదారుల కిరువైపులా కొండలు వెలుస్తున్నాయి. రహదారుల్లో బాదును వదులుతున్నా పట్టించుకోక పోవడం అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి ఈ నాపరాళ్ల గుట్టలు. వీటిని నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు సంవత్సరాల తరబడి చోద్యం చూస్తునే వున్నారు. దీంతో స్వార్థ పరులు మరింత రెచ్చి పోతున్నారు. రహదారుల్లోనే ట్రాక్టర్లతో బాదును వదులుతూ కొండలను నిర్మిస్తున్నారు. పలితంగా అసలే అంతంత మాత్రం వెడల్పున్న రోడ్లు మరింత కుచించుక పోతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ప్రధాన రహదారుల్లో ఇలా నాపరాళ్ల బాదుగుట్టలు వెలుస్తుండడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రహదారులు ఇరుకుగా వుండడంతో రోడ్డు ప్రమాదాలు నిత్యం చోటుచేసుకుంటున్నాయి. నాపరాళ్ల గుట్టలు ఢీకొని వాహన చోదకులు మృతి చెందిన సంఘటనలు కోకొల్లలు. మరోవైపు నాపరాళ్ల గుట్టల కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నేషనల్ హైవేకి ఇరువైపులా కొలిమిగుండ్ల నుండి అనంతపురం జిల్లా సరిహద్దు వరకు ఈ నాపరాళ్ల బాదుగుట్టలు(కొండలు) విచ్చలవిడిగా వెలిశాయి. అదే విధంగా నంద్యాల-కొలిమిగుండ్ల రహదారిలో రామాపురం, అవుకు వరకు నాపరాళ్ల బాదుగుట్టలు ఇష్టానుసారంగా వేయడంతో వాహన చోదకులు ప్రయాణం సాగించాలంటే పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇటీవల కొద్ది రోజుల క్రితం కొలిమిగుండ్ల మండలంలోని కనకాద్రిపల్లె వద్ద రెండు భారీ వాహనాలు ఇరుక్కోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచి పోయింది. రహదారి పక్కనే నాపరాళ్ల బాదుగుట్టలు వుండటంతో వాహనాలు పోయో వీలు లేక ఇటిక్యాల, చింతలాయపల్లె మీదుగా ట్రాఫిక్ మళ్లించాల్సి వచ్చింది. భారీ వాహనాలు అటువైపు వెళ్లలేక 24గంటల పాటు ఆగిపోయిన పరిస్థితి నెలకొంది. చివరకు నాపరాళ్ల గుట్టలను తొలగించి, ట్రాఫిక్‌ను పనరుద్దరించారు. అయితే 10రోజుల వ్యవధిలోనే అదేచోట తిరిగి ఫ్యాక్టరీ యజమానులు రాళ్లకుప్పలు వదలడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో అదికారులు విఫలమవుతున్నారు. మరోవైపు అర్‌అండ్‌బి రహదారులను సైతం నాపరాళ్ల బాదుగుట్టలతో పూడ్చుతున్నా అధికారులు పట్టనట్టు వ్యవహరించడాన్ని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. నిత్యం ఉన్నతాధికారులు సైతం తిరిగే ఈ రహదారుల్లోనే ఇలావుంటే గ్రామీణ రహదారుల పరిస్థితి ఇంకెంత దారుణంగా వుంటుందో ఊహించవచ్చు. మండలంలోని చింతలాయపల్లి, మధనంతపురం, బందార్లపల్లి, బెలుంశింగవరం తదితర గ్రామాల రహదారులు సైతం బాదుగుట్టలతో నిండిపోతున్నాయి. అర్‌అండ్‌బి రహదారులను కొందరు స్వార్థపరులైన నాపరాళ్ల యజమానులు ఇలా వేస్టేజీ రాళ్లతో కప్పి వేస్తుండడంతో రహదారుల ఉనికికే ముప్పుగా పరిణమిస్తోంది. మండల, డివిజన్ స్థాయిల్లో పనిచేసే పలుశాఖల అధికారులు ఈదారుల్లో ప్రయాణిస్తూ చోద్యం చూడడం మినహా చేసేదేమి లేదంటూ చేతులెత్తేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ రహదారులను సైతం పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నాణ్యతగా గడువులోగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ సమస్యలు నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్‌ఎల్‌ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ఆదోని డివిజన్‌లో ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యాల య పరిపాలనాధికారి శేషయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌పిఒ శ్రీనివాసరాజు, గృహనిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్, ఆర్‌అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, డిఎల్‌పిఒ శ్రీనివాసులు, డిఎల్‌డిఒ నాగేశ్వరరావు, ఆర్టీఒ నాగేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, ఉప తహశీల్దార్లు వినీత్, కౌసార్ భాను, వలిభాష తదితరులున్నారు.

## ప్రయాణికులకు మౌళిక సదుపాయాల అభివృద్దే అమృత్ పథకం ఉద్దేశం

**తుంగభద్ర(మంత్రాలయం), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలలో ప్రయాణించే ప్రయాణికులకు మౌళిక సదుపాయాల కల్పనే అమృత్ భారత్ పథకం ముఖ్య ఉద్దేశమని కోసిగి వైసిపి మండల అధ్యక్షులు మురళిమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని తుంగభద్ర(మంత్రాలయం రోడ్) రైల్వే స్టేషన్‌లో సుమారు రూ.3.58 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు. అంతకుముందు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి వర్చువల్ ద్వారా ఈ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళిరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని 554 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధి, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నరేంద్రమోడి ప్రారంభించి జాతికి అంకితమిచ్చినట్లు తెలిపారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిలాఫలకంను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు



ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఎస్‌ఏ రైటింగ్, డ్రాయింగ్ తదితర పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎరిషావలి, ఎస్‌ఐ కృష్ణమూర్తి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి రైల్వే అధికారులు విష్ణువర్ధన్‌రెడ్డి, వంశీక్, అక్షయ్‌కుమార్, నాగార్జున, సాజిద్, సునిల్ కుమార్, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిలో గొయ్యి

- ఇబ్బందుల్లో వాహన చోదకులు
- తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పట్టించుకోని వైనం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని పశువైద్యశాల ముందు ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. ఈ గుంత కారణంగా తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పైప్‌లైన్ నీటికి సంబంధించి ప్రధాన రహదారిని తవ్వి అలాగే వదిలివేయడంతో పెద్ద గుంత ఏర్పడింది. ప్రధాన రహదారి కావడం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో ఈ గుంత తీవ్ర ప్రమాదకరంగా మారింది. ప్రధానంగా రాత్రి సమయాల్లో దూర ప్రయాణికులు గుంత ఏమాత్రం కనపడకపోవడంతో వేగంగా వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అనంతపురం-అమరావతి 544డి జాతీయ రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారి గుండా ప్రయాణం సాగిస్తుంటాయి. దీంతో ప్రమాదాలకు నిలయంగా మారిన గుంతను పూడ్చివేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## టిడిపిలోకి ఉధృతమవుతున్న చేరికలు

-కడమలకాల్వలో 60 కుటుంబాల టిడిపిలో చేరిక



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తున్న అధికార వైసీపీ పార్టీకి మండలంలో చేదు అనుభవం ఎదురవుతున్నాయి. గతంలో కొన్నివారాల కిందట మండలంలోని నారాయణపుర, చిన్నదేవులాపురం, కడమలకాల్వ గ్రామాల్లో అధికార వైసీపీ పార్టీని వీడి టిడిపిలోకి నాయకులు, కార్యకర్తలు చేరారు. సోమవారం మండలంలోని కడమలకాల్వ గ్రామానికి ఎస్సీలు, మైనార్టీలు మద్దిగారి మధనభూపాల్, మద్దిగారి బలరాముడు అధ ్వర్యంలో కలసపాడు హరిప్రియ సమక్షంలో 60 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలో చేరాయి. టిడిపిలోకి వచ్చిన వారిని శ్రీశైలం టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మండలంలోని టిడిపి కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర ్భంగా బుడ్డా మాట్లడుతూ టిడిపి విజయానికి అందరం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరినవారిలో మదన్‌సురేష్, రాజు, జయరాజ్, పూలమధుబాబు, నాగరాజు, కె కొండన్న, దానమయ్య, నాగసుబ్బయ్య, కె అగ్గిరాజు, నాగేంద్ర, కె అక్బర్‌వలి, పూతల చిన్నవలి, షేక్ చాంద్‌బాష, రామాపురం మల్లిఖార్జునగౌడ్, చాకలి నాగన్న, 40 ఎసీ ్స కుటుంబాలు, 10 మైనార్టీ కుటుంబాలు చేరాయి. ఈకార్య క్రమంలో తెలుగుయువత అధ్యక్షులు బోధనం మల్లేశ్వర్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, సర్పంచ్ సంఘం జాయింట్ సెక్రెటరీ యలగల రామచంద్రుడు, వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు, పుష్పరాజ్, మల్లిఖార్జున, తలారి శ్రీనివాసులు, మురళీ, శివప్రసాద్, గోపాల్, మేకల శ్రీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా విగ్రహాల ప్రతిష్ఠ



**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి, 26, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ కోట వీరభద్ర మల్లికార్జునస్వామి, చిన్న వీరభద్ర స్వామి దేవాలయ జీర్ణోద్ధరణ సందర్భంగా సోమవారం నిర్వహించిన విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. మూడు రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాస్త్రోక్తంగా శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య, వీరభద్రస్వామి, నందీశ్వర, నాగదేవత, నవగ్రహ, మహాలక్ష్మీ, సరస్వతీ, పార్వతీ, సప్తమాతృక మల్లికార్జున, శివలింగం ధ్వజస్తంభం, బలిపీఠ, గోపుర కలశ, యంత్ర విగ్రహాలను ప్రతిష్ఠించారు. దేవాలయ జీర్ణోద్ధరణ సందర్భంగా కోటా వీధి మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. విగ్రహాల ప్రతిష్ఠ అనంతరం వీరభద్రస్వామిని మొదట గోమాత దర్శనం చేసుకుంది. గోమాత దర్శనం అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యులు శంకరప్ప, శెట్టి ఈరన్న, రవికుమార్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన రాజకీయాలతో ముందుకు



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** పాత రోజులలో భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలను గుర్తుచేసే విధంగా విలువలతో కూడిన రాజకీయాలతో ముందుకు సాగుతామని టిడిపి యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక తమ కార్యాల యంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు పరిధిలోని మై వోట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో మొద టిసారి ఓటువేయబోయే యువత ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. వారిని మోటివేషన్ చేయడంతో యువతలో మంచి స్పందన లభించిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా యువత చాల నష్టపోయిందని రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ టిక్కెట్ భూమా అఖిల ప్రియకు ప్రకటించడంతో చాల మంది సందే హాలకు సమాధానం దొరికందని అందుకు చంద్రబాబుకు, లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భూమా అఖిల ప్రియ నేను వేరుకాదని అక్క గెలుపే నా గెలుపు అని స్పష్టం చేశారు.

## నాపరాతి గనుల్లో విద్యుత్ మోటార్లు చోరీ

- వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న గనుల యజమానులు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** నాపరాతి గనుల్లో విద్యుత్ మోటార్లు, కేబుల్ వైర్లు, పైపుకట్టలు తదితర సామాగ్రిని దుండగులు ఎత్తుకెల్లుతుండడంతో గనుల యజమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాజాగా ఆదివారం రాత్రి కొలిమిగుండ్ల మండలంలోని గొర్విమానుపల్లె గ్రామంలో నాపరాతి గనుల్లో ఏడు మందికి సంబంధించిన విద్యుత్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వాపోయారు. గ్రామానికి చెందిన గంగరాజు, ఓబుళరెడ్డి, చంద్ర, వెంకటసుబ్బయ్య తదితరులు నాపరాతి గనిలో కోత మిషన్ యంత్రాలకు మోటార్లు బిగించుకుని గనులను చేసుకుంటున్నారు. అయితే కోత మిషన్లకు సంబంధించిన విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఒక్కొ మోటర్ విలువ సుమారు రూ.30వేలకు పైబడే ఉంటుందని మొత్తం ఏడు మంది మోటార్లు ఎత్తుకెళ్లినట్లు బాధితులు వెల్లడించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు కూడా తెలిపారు. కాగా గొర్విమానుపల్లెతోపాటు కొలిమిగుండ్ల, బెలుం, మీర్జాపురం, బెలుం శింగవరం తదితర గ్రామాల్లోని నాపరాతి గనుల్లో కూడా వరుసగా చిన్న చిన్న దొంగతనాలు చోటు చేసుకుంటుండడంతో గనుల యజమానులు బెంబేలెత్తుతున్నారు. మరికొంత మంది దొంగల దాడికి భయపడి సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసుకున్నారు.

## ధార్మిక అవసరాన్ని పూర్తిచేసే కేంద్రంగా ఆలయాలు ఉండాలి

- కంచి కామకోటి పీఠాధిపతి



**మహానంది, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఆలయాలు ధార్మిక అవసరాలు పూర్తిచేసే కేంద్రంగా ఉండాని కంచికామకోటి పీఠాధిపతి శ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీస్వామిజీ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్రానికి వచ్చే భక్తులకు ఆత్మసంతృప్తిని కలిగించే విధంగా ఆలయాలు ఉండాలన్నారు. ధర్మప్రచారం, సత్‌సంఘం నిరంతరం జరుగుతుండాలన్నారు. త్వరలోనే మహానంది క్షేత్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రాయలసీమ జిల్లాల్లో ముఖ్యమైన ఆలయాల్లో మహానంది ఒకటని ఆయన తెలిపారు. గుడి ద్వారా భక్తులకు ధర్మప్రచారం ప్రధానంగా చేయాలన్నారు. మహానంది క్షేత్రం కూడ శ్రీశైలం తరహాలో అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలో మహానంది క్షేత్రం నందు కుంభాభిషేకం, రాజగోపురంపై కలశ ప్రతిష్ట త్వరలో తేదిని ఖరారు చేస్తామన్నారు. కంచికామకోటి పీఠం ప్రధానం విద్య, వేదం, వైద్యం వాటిమీద పనిచేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కంచికామకోటీ పీఠం ధర్మపరిరక్షణ, విద్యాలయాలు వైద్యం సంబంధించిన ఆసుపత్రులు ఇప్పటికే చాల నెలకొల్పిందని ముందు ముందు మరిన్ని సేవలు అందజేస్తుందన్నారు. అందులో భాగంగా ప్రతిరాష్ట్రంలో కంటి ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాల అనంతరం ఇటవల అభివృద్ధి పనుల్లో పురాతన నిశ్చితార్థ మండపం తొలగించడం జరిగింది. అందులో భాగంగా నిశ్చితార్థ మండపానికి భూమిపూజ కార్యక్రమం కంచికామకోటీ పీఠాధిపతి నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహోత ్సవాలకు సంబంధించిన గోడ పత్రికలను ఆయన అవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఈఓ మధు, ఓ వెంకటేశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

## శాప్ చైర్మెన్, ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌లు సుడిగాలి పర్యటన



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని వివిధ గ్రామాల్లో శాఫ్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైకాపా నందికొటూ ్కరు ఇన్‌చార్జ్, ఎమ్మేల్యే అభ్యర్థి దారా సుధీర్‌లు సుడిగాలి పర్యటన జరిపారు. తర్తూరు, మండ్లెం, తంగడంచ, జూపాడుబంగ్లా గ్రామాల్లో పలు అభివ ృద్ధి పనులు ప్రారంభించారు. ముందుగా తర్తూరు రంగనాథస్వామి సన్నిధిలో వారు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆలయ అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలి కారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి ఆధ్వర్యంలో రూ.88 లక్షల వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనం, ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రారంభించారు. అనంతరం మండ్లెంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మంచిన 6 సిసి రోడ్లను, తంగడంచలో రూ 44లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. అదే విధంగా మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో రూ.1.88 కోట్ల వ్యయంతో నిర్మించిన 6 పడకల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నూర్జహాన్, వైద్యాధికారి గంగాధర్, సిహెచ్ఓ వహబ్, హెల్త్‌సూపర్‌వైజర్లు రాముడు, జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, వైకాపా జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుమలేశ్వరరెడ్డి, మాజి జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, సుదారరెడ్డి, ఎంపిపి సువర్ణమ్మ, సర్పంచులు నాగిరెడ్డి, ఈదుల ఈశ్వరరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ క ృష్ణారెడ్డి, జేఏసి కన్వీనర్ నాగార్జున రెడ్డి , నాయకులు రమేష్ రెడ్డి, తరుణ్‌కుమార్ రెడ్డి, పోచా హేమశేఖరెడ్డి, నరసింహయాదవ్, వినయ్, కరుణాకరెడ్డి, హారిక ృష్ణ, దినేష్, పాల్గొన్నారు.

## మల్లన్నకు బంగారు, వెండి సామాగ్రి విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి26, ప్రభాతవార్త :** శ్రీశైలందేవస్థానంకు సోమవారంనాడు కొత్తపల్లి సునీల్‌దత్ మరియు కుటుంబ సభ్యులు, అమెరికా వారు బంగారు, వెండి సామాగ్రిని విరాళంగా అమ్మవారి ఆలయ ప్రాంగణములోని అశీర్వచన మండపంలో అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు పి.మార్కండేయశాస్త్రి మరియు అధ్యాపక ఎం.పూర్ణనందం, అమ్మవారి ఆలయ ఇన్స్‌పెక్టర్ కె.మల్లికార్జునులకు అందజేసారు. వీటిలో 28 గ్రాముల 300 మిల్లీ గ్రాముల బరువు గల 2 బంగారు బాషికాలు, 5గ్రాముల బరువుగల బంగారు కంకణం అందజేయడం జరిగింది. అదే విదంగా 1 కేజి 25 గ్రాముల బరువుతో ఒక వెండి పళ్లెం, 865గ్రాముల బరువు గల ఒక వెండి పళ్లెం, 550గ్రాముల బరువు గల వెండి హారతీ, 290గ్రాముల బరువు గల వెండి శక్తి ఆయుదం, 420గ్రాముల బరువుగల కుక్కుట ధ్వజం, 750గ్రాముల బరువు 5 వెండి గిన్నెలు, 920గ్రాముల బరువు గంధాక్షత గిన్నె, 190గ్రాముల బరువుగల వెండి కమండలాన్ని, 300గ్రాముల బరువుగల కమండలాన్ని కూడా వీరు అందజేయడం జరిగింది. అదే విధంగా కౌలూరి సింధూర, పగిడాల, నంద్యాల జిల్లా వారు కూడా వెండి వస్తువులను సమర్పించారు. 810గ్రాముల బరువుగల వెండిపళ్లెం, 350గ్రాముల బరువుగల వెండిపళ్లెం, 615గ్రాముల బరువుగల 3 వెండి చెంబులను వీరు సమర్పించడం జరిగింది. అనంతరం ఇరువురు దాతలకు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రలను, ప్రసాదాలను అందజేయడం జరిగింది.

## గౌరు దంపతులను కలిసిన టిడిపి నాయకులు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత మొదటి విడతలోనే పాణ్యం నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా గౌరు చరితరెడ్డిని ప్రకటించడంతో బ్రాహ్మణకొట్కూరు టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ కలీలుల్లాబేగ్, ఆత్మ మాజీ డైరెక్టర్ లక్ష్మినారాయణ గౌరు వెంకటరెడ్డి దంపతులను కర్నూలులో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనిల్ జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ ఆర్థిక దోపిడీని అరికట్టాలి



**ఆదోని, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** శ్రీశైలం పాదయాత్ర వెళ్లే భక్తుల నుండి అటవీ శాఖ వారి ఆర్థిక దోపిడీని అరికట్టాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బసవన్నగౌడ్, బజరంగదళ్ జిల్లా ప్రముఖులు రవి శంకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానంకు 15రోజుల ముందు నుంచి భక్తులు పాదయాత్ర చేయడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం అయితే ఈ ఏడాది కూడా పాదయాత్ర చేస్తున్న భక్తుల నుంచి నల్లమల అటవీ శాఖ అధికారులు నూతనంగా పర్యావరణ నిర్వహణ పేరుతో ప్రతి భక్తుడి నుండి రూ.10లు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా పాదయాత్ర చేస్తున్న యాత్రికుల నుంచి సొమ్ము వసూలు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. లక్షలాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం వలన హిందూ మనోభావాలు దెబ్బతింటాయని భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా కార్యదర్శి హనుమంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఈరన్నరావు, జిల్లా కోశాధికారి పంపాపతి, నగర ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, శివ స్వాములు గురుస్వామి, శైలేంద్రస్వామి, అశోక్ స్వామి, శివస్వాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.